చిన్నారిలోకం

[ఆంధ్ర మహాపురుషుల్లో శ్రీ కొమర్రాజు వేంకట లక్ష్మణరావుగారొకరు. అనేకవిధాల తెలుగు దేశానికి సేవజేసిన చిరస్మరణీయులు.

ఆయన మహా భాషాకోవిదులు తెలుగులో ఆయన చాల పుస్తకాలు రచించారు. ఆ గొప్పవ్యక్తి మన బాల బాలికల విద్యాభివృద్ధికి కూడా చక్కని కృషిచేశారు. బాలలపై ఆయన చించనని కొన్నింటిని సేకరించాం.

చదివండి, ఆనందించండి]

ఏ పూవు మంచిది?

రాముడు తన చెల్లెలైన లక్ష్మితో "అన్ని పూలకంటె గులాబి పూవు మంచిది దాని చక్కదనము మరి దేనికి రాదు" అని చెప్పెను.

అందువై లక్ష్మి "కాదు, కాదు! మల్లెపూవును మించిన పూవు మరి యొకటిలేదు. దాని సువాసన తెల్లదనము మరి యొక పుష్పమునకు కలదా?" అని బదులు చెప్పెను.

వారి చెల్లెలైన కనకమ్మ "చేమంతి పూలే తక్కువదా? దానిరెక్కల సొంపు, మెత్తదనము, పట్రువ యాకారము కనులకు కనుల పండువుగ నుండును" అని వాదించెను.

వారి ముద్దుకు మాటలు వినుచుండిన వారి తల్లి సరస్వతమ్మ వారి వాదము మాన్పి, వారికిట్లు బోధించెను.

"ముద్దు కుర్రలారా! వాదమేల? ఈ మూడు పూవులును, మూడు సుగుణములను తెలుపును. గులాబి పూవు ప్రేమను, ఒకరివై మరియొకరికి నుండవలసిన యాపేక్షను, మల్లెపూవు దూరదేశములకు గీర్తిపోవునట్లు చేయు శుభ్రమైన నడతను, చేమంతి నమ్రతను సూచించును. మీకు ఈ పూవులపై గోరిక యున్నటులే ఆయా సద్గుణములపై గూడ ప్రేమ యుండవలయును. ఆ పూవులను మీరు ప్రీతితో ధరించినట్లు ఈ మంచి గుణములను కూడ గ్రహించవలెను. అట్లయిన ఆ పూవులవలెనే ఒకప్పుడా పూవులకంటే నెక్కుడుగాను, ఈ సద్గుణముల వలన మీకు ఆనందము కలుగగలదు."

తల్లిహితవును విని ముద్దుకుర్రలు ముచ్చటబెందిరి.

అల్ప కథలు

ఒక్క గుంటలో

ఒక గుంటలో కొన్ని కప్పలు చేరాయి. ఆ కప్పలన్నిటిమీద అధికారం చెలాయించే రాజు ఉత్తి సోమరి తిండిపోతు. కప్పలు తెచ్చే ఆహారాన్ని హాయిగా కూర్చుని ఆరగించేవాడు. అంతేకాదు. కప్పలు సరిగా ఆహారాన్ని తేవడంలేదని పట్టుకుని చావ మోదేవాడు.

ఇలా కొంతకాలం గడచింది. వర్షాకాలం వెళ్ళిపోయి శీతాకాలం వచ్చింది. గుంటలోని నీరు క్రమంగా యింకిపోతున్నాయి. కప్పలన్నీ ఆ గుంటవిడిచి మరోచోటికి వెళ్ళవలసిన తరుణం వచ్చింది.

ఒక రోజున కప్పరాజుగారు గుంటవిడచి షికారుగా అలా బయటకు పోయారు. వారలా బయటకు వెళ్ళారో లేదో ఒక ఆబోతువచ్చి ఆ గుంటలోని నీరంతా తాగేసింది. ఇంకేముంది? కప్పలన్నీ ఎక్కడి వక్కడ ఒదిగి ఒదిగి దాగుండిపోయాయి.

షికారుకెళ్ళిన రాజుగారు రీవిగా వచ్చారు. కాని చూస్తే ఏముంది? గుంట అడుగున బురదలో ఒదిగి కూర్చున్న కప్పలు అగుపించాయి. నీరెక్కడా చూద్దామన్నా కనిపించలేదు. కప్పరాజుగారికి అమాంతంగా కోపం చెప్పేసింది.

"ఈ గుంటలో నీ రేమయ్యాయి"కోపంతో అడిగింది

"మీరటు వెళ్ళగానే ఒక పెద్ద జంతువువచ్చి తాగేసింది" బదులు చెప్పాయి కప్పలు.

కప్పరాజుగారికోపం మరింత ఉధృతరూపం దాల్చింది. "ఆ

గుప్పలగూడెం

మా 'బాబు' కథ

శ్రీ "లడ్డుబిల్లి"

బ్రిడిమిడి విజ్ఞానంతో
మిడిసిపడే స్వానులార!
మా 'బాబు'ని గక్కసారి
మనసారా తలవండి.
పాలేరై మీ ఇంటను
పడియున్నా బాబుకథను
పదిపన్నెండేళ్ళ చిన్న
పాలేరు రాముడి కథనూ.

★

మీకంటే పెందలకడ
లేచెను మా రాముడూ
మీరులేచు వేళలకే
అన్నీ సమకూర్చాడూ.
ఇల్లువాకి లూడ్చినాడు
కుండనట్టి తోమినాడు
మొగం కడుగ నీరుపెట్టి
మీ ప్రక్కలు చుట్టినాడు.
టిఫిన్ గిఫిన్ మీరు తినగ
ఆ ప్లేటులు కడిగినాడు
అడుగుబొడుగు ఏమైనా
మిగులునేమో చూచినాడు.
పంచదార తక్కువైతే
నేలపాలు చేస్తారూ
కాఫీ రుచి ఎరగడు మా
రాముడు కడుదీనుడు...
మీ బూట్లను సైకిళ్లను
తుడిచినాడు శుభ్రముగా
మీ బోంట్లకు వాడెదురై
నిలబడి మాటాడరాదు.
'బూటుక్లీను' కాకుంటే
బూటుతోనె తన్నినారు
చట్టిమాడు వడలకుంటె
మాడుమీద మొట్టినారు.
పూలుతెచ్చి, మీ బిడ్డకు
కురులుదువ్వి ముడిచినాడు
అందముగా లేకుంటే
'చచ్చినాడ' అని తిట్టింది.

★

ఇంట్లో పని కాగానే
చాప్టల్లో కాళ్ళాడు
గొడ్లవద్ద బాగుచేసి
కుడితిపెట్టి తెలగపిండి.
తెలగపిండి తింటాడని
ముందుగానె తిట్టారు
కుక్కకు పాలూక శేరును
పోయించిరి సుట్టుగాను.
మాడుచెక్క గంజికూడు
'వాడెదాన' పడేసిరీ
మట్టిలోన గాడిప్రక్క
వాడిముంత యాంచిరీ.
పంచభక్ష్య భోజ్యములను
భోంచేసిరి తృప్తిగా
కచ్చువైన కుర్చీలలో
కూర్చుండిరి త్రేన్పుతూ.
మోయలేక పొట్ట, మీరు
భేదపడిరి మిక్కిలిగా
అరుగుదలకు తెల్లమాత్ర
సీసాలను దిగమ్రింగిరి
మోయలేని గడ్డిమోపు
మోసుకొచ్చె రాముడూ
పొలమునుండి కొప్పుకొంటు
మెడలు విరుగ తెచ్చెనూ.
మరీ కాస్త తెచ్చితివని
మెడలు విరుగ తన్నిరీ
కొడుతుంటే కొప్పుపుట్టి
కూలబడిరి కుర్చీపై.
మూడురోజులాయె, మునురు
విసిరిసిరి కొడుతోంది
నేడుకూడ పాడువాన
కురుస్తోంది వెలియకుండ.

★

గొడ్లను తోలుకు బాలుడు
పొలము బయలుదేరాడూ
వీధిలోని పేడ తెచ్చి
పెరట్లోన కుప్పవేసె.
పోట్లగిత్త బుసలు కొడుతు
వీధిలోన ఎగిరింది
ఎదురువచ్చు ఎల్లావును
కుమ్మికుమ్మి పొడిచింది.
'ఆవు మనిషి కుర్రాడని
చితకతన్ని పోయాడు
అది చాలక ఈ గొడ్లను
బెదరేసి మరీపోయాడు.
అసలే తడిసున్నాడూ
ఆపై ఈ దెబ్బలూ
చలిలో, గడబిడలో
బిర్రడి గుండె కడుదన్నెను.
"ఒక బర్రెయు కనుపించదు
లేగదూడ కనుపించదు
గిత్త, దూడ, ఆవు, ఎద్దు
ఏమైనవో జాడలేదు!
ఎక్కడికని పోను నేను
ఏమి చేసేది నేను?
కర్రిగాడ...అదుగో...ఆ
వాట్టవాడు మేస్తోంది
తడబడుతూ కడుదడుస్తు
దండకేళ్ళు వెళ్ళాడూ
దూడను తరలించుకేళ
ఇదె ఇదీ తగిలాయీ.
గతుక్కుమని తిరిగి చూడ
'గంగరాజు' నించుండెను
'గున్న పోత!' అని తిడుతూ
దూడ పలుపుతో బాదెను.

★

దెబ్బలు భరియించి నాడు
తప్పెను భరియించినాడు
'దూడను తరలించినదే
గొప్పని' అనుకొన్నాడు.
పోట్లగిత్త ఆకుమడిని
పూర్తిచేసి నిలుచుండీ
వచ్చినాడు కామందూ
అపుడే చేరను రాముడు.
అయ్యా మన్నించండని
తనకథ చెప్పాడప్పుడు
అయ్యా చూడండనూచూ
వాతలు చూపించినాడు.
కామందులవారి కిట్లు
చింతనిప్పులాయె నపుడు
నీటిలోన వొంగివారు
నీళ్ళన్నీ కలికినాయ!
పిల్లవాడి కన్లు చెదిరె
ఆకుమడిని గిత్త చెదిరె
తెల్లని వాతలనైనా
పట్టెను నాలుగు జలగలు!
నవ్వుతు కామందు రెండు
జలగల పట్టుకి నించుని
"ఏడ్చితివా ఇనికూడా
నీ సెత్తురు రుచి చూచును!"
నవ్వి నవ్వి కామందు
గిత్తను మర్లేసినాడు
బండెలదొడ్డికి తోలుక
పోయినాడు కామందు.

★

వొంటినున్న జలగలనూ
తీయలేక రాముడూ
పడుతు లేస్తు ఏడుస్తూ
పారిపోయె రాముడూ
అప్పటికే రెండు గొడ్లు
మీ చావిట్లో కొచ్చెను
'వాడెక్కడో ఆటమరిగి
పడిలేశా' దనుకొంటికి.
కొరడా పుచ్చుకి కూర్చుం
డిరి పేడ వసారాలో
రాముడు రాగానే కొరడా
చరుక్కుమని ఝుళిపించిరి!
దెబ్బలపై దెబ్బలలో
చిమ్మిన క్రొన్నెత్తుటిలో
కొరడా కొన తడిసింది
ఎర్రగ మిల మిల లాడింది.
మిగిలిన గొడ్లను త్వరగా
తోలుకు రమ్మన్నారూ
లేకుంటే తిత్తితీసి
ఎండేస్తా మన్నారూ!
ఊరంతా తిరిగి తిరిగి
చూశాడా రాముడు.
చిట్ట చివరి కొక్కచోట
ఉస్సురంటు కూలినాడు.

ఎ. శ్రీనివాసులు రెడ్డి, బొమ్మసముద్రం

మాట లేని పశులు మేసె
బండేల దొడ్లోని మట్టి!
మా రాముని మన రాముడు
నెమరేస్తున్నాడీవల!
"అయ్యా గారికి యికనే
చేయ"నంటు బాబుతోడ
వగ్గుచూపి ఏడుస్తూ
తన కథ వినిపించాడూ.
అయ్యా నేడే కాదూ
ఏడాది ఇంతేనని
గుబగుబలాడే గుండెతో
తండ్రి కాస్త పట్టినాడు.
ముసలి తండ్రి కుండిదుటచేరుట
కన్నీటితో కలిసిందీ
ఘోరాతిఘోర ఇంకిపోయ
వాని జీవితాశ లాగ!
మూలనున్న పచ్చితాటి
కిమ్మ పుచ్చుకొన్న తండ్రీ!
పోతావా పోవా పని
లోకి యెంచు బాదాడూ.
గుడి కెళుండి దొడ్లుకొంటు
బయటపడెను రాముడూ
వెన్నాడే లంజ్రనుండి
తప్పించుక పోయాడూ.
వీధివీధి గట్టగట్టు
డొంక డొంక తిరిగి తిరిగి
వొరిగిపోయ సిలువముందు
మట్టిగోరి చేయవనే.
తా నెక్కడ వొరిగెనో
తన కర్తవ్యము ఏమిటో
స్వప్నాతిప్పిన పిల్లవాని
కేమి తెలుసు? ఏమి తెలుసు?
ప్రొద్దప్పుడు ఏటవాలు?
ప్రొద్ద లెప్పుడు మింట నెగిరె?
చిన పాలేరు రాముడికి
ఏమి తెలుసు? ఏమి తెలుసు?
వాన ఎప్పుడు వెలిసినవో
గూడు లెప్పుడు కూసినవో
నేల దొరలు పాలేరుకి
ఏమి తెలుసు? ఏమి తెలుసు?
నాగు లెప్పుడు ప్రాకినవో
నక్క లెప్పుడు చీల్చినవో
తెలుసు కోవలసిన పనులు
తెలియనివి ఎన్నో ఎన్నో
తెలియకుండ పోయినవి
పాలేరు రాముడికి
ఏమి తెలుసు? ఏమి తెలుసు?
అతడే ఆధారమనుచు
అడిలే ఓ అయ్యలార!
నిట్టూర్పొక్కటి విడువం
డంతే చాలయ్యా, చాలు!!

మీరాజాబు మీరాజవాబు

బి. నరసింహారావు-రేపేంద్రపాడు

మీ ప్రశ్నలు చేరింది. పరీక్షలు పూర్తికాగానే చిత్రకళాశాలలో చేరడం మంచి ఆలోచనే. ఈ నాడు బాల చిత్రకళాభివృద్ధికి మీలాంటివారి సహకారము ఎంతో కావలసివుంది

నీ వన్నట్టు విదేశాలకు పోతూవున్న రాయబారవర్గాలలో ఆంధ్రులలో తగినంతమంది వెళ్ళడంలేదు. అది ఎవరి లోపమో తెలియదు కాని యికముందైనా ఆంధ్రులకు తగిన స్థానం వస్తుందని ఆశించుదాం

సన్నపనేని మధుసూదనరావు, కాకుమాను

"అప్పటి వేదాంతానికి, యిప్పటి విజ్ఞానానికి ఏమాత్రం పొత్తు కుదరడం లేదు. ఆ రెండింటిలో పైచేయి దేని దంటారు?" బాగుంది నీ ప్రశ్న.

వేదాంతం దోవన వేదాంతం, విజ్ఞానం దోవన విజ్ఞానం వెళుతున్నై మనకేదోవ మంచిదైతే ఆ దోవన వెడదాం.

తునివాడ భూపతి — కోమట్లపేట

ఇపుడు జరుగుతున్న మీ అభ్యుదయ బాలసంఘం వార్షిక మహాసభ దిగ్విజయంగా జరగాలని చిన్నారి లోకం ఆశిస్తుంది. సభా కార్యక్రమాలు తప్పకుండా ఫోటోలతో సహా పంపించండి

నూతలపాటి హనుమంతురావు, బాపట్ల.

మీరు సూచించినట్లు చిన్నారి లోకం పేజీలో — శాంతిదాత గేయం ప్రచురింపబడిన మాట నిజమే. అది మీరన్నట్లు పేజీ మార్చివుంటే బాగుండేది. ఇకముందు అలాంటివి జరక్కుండా చూడగలము.

చల్లా సాంబశివరావు-భీమవరం

చిన్నారి లోకంలో వచ్చే చిత్రాలను చూసి నీవు కూడ వుత్సాహాన్ని పొంది చిత్రాలురచించటం మెచ్చుకోదగ్గ విషయం ఇప్పుడు నీవు పంపిన బొమ్మలు (బటానీలు, వేరుశనక్కాయలు) ప్రచురింపలేము. తినడానికి అవెంత బావుంటాయో, నీ బొమ్మలు కూడ అంత బాగుండాలి.

కథానిక

బలమైనది!

ఆవేళ పౌర్ణిమ. వెన్నెల పువ్వు పువ్వులా విరగకాస్తోంది. శశి, రవి — ఇద్దరూ వరండాలో మంచాలమీద కూర్చొని కబుర్లాడుకుంటున్నారు. శశి ఒకటోఫారం చదువుతోంది. రవి మూడోఫారం చదువుతున్నాడు.

అప్పుడే కంటిల్లు తాళంపెట్టి అమ్మ వరండాలో మంచంమీద నడుం వాల్చింది.

"అమ్మా! నా నెప్పుడొస్తారే? క్యాంపునించి!" అని అడిగాడు రవి.

"రేపొస్తారు! సరేగాని, ఇక మీరు పడుకోండి!" అంది అమ్మ

"నువ్వెప్పుడూ ఇంతే! నాన్న గారైతే ఎన్నో విషయాలు చెబుతారు పడుకునేముందు," అని రాగం తీసింది శశి

"అమ్మా! ప్రపంచంలోకల్లా బలమయిందేదే? మా ఇద్దరికీ వాదం వచ్చింది. నువ్వు చెప్పవూ?" అన్నాడు రవి.

"ఇది చాలా మంచి ప్రశ్న" అని కాసేపాలోచించి తిరిగి అంది అమ్మ "దీనికెవరూ సరైన సమాధానం చెప్పలేరు. అయినా నేను చెప్పబోయే ముందు మీ వాదమేమిటో వినాలిగా మరి!" అంది

అమ్మ చాలా తెలివైంది; చదువుకున్నది కూడాను. నాన్నగారు ఇంటి వద్ద లేనప్పుడు పిల్లలిద్దరికీ అమ్మే చదువు చెబుతుంది.

"ప్రపంచంలో అన్నిటికన్నా బలమయింది ఏనుగు కాదుటే అమ్మా?" అని చర్చను మొదలుపెట్టింది శశి.

"సింహం అంతకన్నా బలమయింది" అన్నాడు రవి.

అమ్మ ఒకసారి చిరునవ్వు నవ్వి అంది "మీ ఇద్దరు చెప్పిందీ నిజమే! ఏనుగు, సింహం — రెండూ బలమయిన జంతువులే! ఏనుగు ఎంత పెద్ద చెట్టునయినా వ్రేళ్లతో సహా పెకిలించగలదు సింహం ఎంత పెద్ద జంతువునయినా అమాంతంగా పట్టి చంపెయ్యగలదు కాని, ఈ రెంటిలో ఏదీ ప్రపంచంలోకల్లా బలమయినది కాదు. అది మరొకటేదయినా అయివుంటుంది. ఆలోచించండి"అంది.

ఇద్దరూ ఓడిపోయినంగుకు సంతోషం కలిగినా, అసలు అది ఏదో తెలుసుకుందామనే కుతూహలంతో "అమ్మా! అదేదో మళ్ళీ చెప్పవే?" అని ఇద్దరూ ఒక్కసారే అడిగారు

"నేను చెబితే మీరు చాలా ఆశ్చర్యపోతారు" అందిఅమ్మ

శశి, రవి అమ్మవేపు చూస్తుండిపోయారు ఏమి చెబుతుందోనని.

అమ్మ చిరునవ్వు నవ్వుతూ చెప్పింది 'నీరు' అని.

"అదేం నీరా!"అని ఇద్దరూ ఒక్కసారే ఆశ్చర్యపడిపోయారు.

అమ్మ తలఊపింది. "మీరుఆశ్చర్యపోతారని నేను ముందుగానేచెప్పాను. ఆలోచించనేలేదు" అన్నాడు రవి.

"అమ్మా! నాకో గ్లాసు దమంచినీళ్ళివ్వవూ? అంది శశి

'అమ్మా! నాక్కూడా . . .!" అన్నాడు రవి

అమ్మ మంచినీళ్ళిచ్చింది. అవి తాగుతూ అనుకున్నారు "ఇంత చల్లగా, ప్రశాంతంగా ఉన్న నీరు తలుచుకుంటే ప్రపంచాన్నే ముంచేయగలదు" అని.

—అమర్ సుందర్

దొంగ దొరికాడు!

అదిశీతాకాలం. బడి వదిలే టప్పటికే సాయంత్రం 5 గంటలు దాటింది. అప్పటికే సూర్యుడు పశ్చిమాద్రిలో మునుగుతున్నాడు.

శాంత పుస్తకాల సంచి బుజాన వేలాడేసుకుంది. మరో చేతిలో టిఫిన్ కారియర్ పుచ్చుకుని గబగబా నడుస్తోంది. ఊరు పొలిమేర దాటింది. తన గ్రామంవెళ్లే పుంత దారి పట్టింది

శాంతతో రోజూ వచ్చేవాళ్ళే ఊరి పిల్లలు ఈవేళ ఎవరూ కనిపించలేదు. బహుశా వాళ్ళు ముందు వెళ్ళిపోయి ఉంటారని ఊహించుకుంది శాంత.

శాంత ఉంటున్న ఊళ్ళో హైస్కూలు లేదు. అంచేత వాళ్ళ ఊరికి మూడు మైళ్ల దూరంలో వున్న పట్నం వచ్చి రోజూ హైస్కూల్లో చదువుకుంటుంది శాంత. వాళ్ల ఊరు నించి పట్నంరావడానికి నడిచి తప్పితే మరిట్లాగూ వీలులేదు. వర్షాకాలంలో అయితే మోకాటిలోతు బురద ఉంటుంది అందులోంచే నడిచి రావాలి. అలా నడిచిరావడమేమీ తేలిక్కాదు. అయినా శాంతకి అలవాటయింది!

శాంత తండ్రికి చెప్పదగినంత ఆస్తేమీ లేదు. ఉన్నదంతా నలుగురు కూతుళ్లకూ పెళ్ళిళ్లుచేసి సాగనంపేసరికే హరించిపోయింది. అందరికంటే చిన్నది శాంత ఏదో కాస్త చదువు చెప్పించి ఉద్యోగంలో చేర్పిస్తే కట్నంబాధన్నా తప్పుతుందని తలిదండ్రుల ఆశ. అందుకే దూర భారమైనా సరే సరకుగానకుండా చదువు చెప్పిస్తున్నారు.

శాంత చాల మరుకైన పిల్ల ఎంతో తెలివైంది. వాళ్ళ క్లాసులో సాధారణంగా మొదటి మార్కు శాంతదే మంచి మార్కులు తెచ్చుకున్నందుకు అనేకనార్లు బహుమతులు కూడా పుచ్చుకుంది అంతేగాకుండా వాళ్ల స్కూలు పత్రికలోని కథానికల పోటీలో విజేతగా వచ్చింది

శాంత పుంతదారి విడిచి చేల గట్లు వెంబడి బిరబిర నడుస్తోంది. గట్లకు రెండు వైపులా జొన్నచేలు నిలువెత్తు నిలబడి ఉన్నాయి. ఎటుచూసినా జొన్నచేలుతప్ప మరేమీ కనబడడం లేదు. జన సంచారం కూడ లేదు పొద్దు వాలిపోయి చాల సేపయింది సంధ్యచీకటి అంతా అలుముకుంటోంది చీకటి పడితే దారి కనిపించదనే భయంతో శాంత తొరితొరగా అడుగులు వేస్తోంది.

చేలగట్లుదిగి తాటితోపు దగ్గరకు వచ్చింది. రాత్రివేళల్లో తోపుల్దగ్గర దొంగలు పొంచిఉండే ప్రయాణీకుల్ని దోచుకు పోతుంటారని చెప్పుకుంటారు. శాంత కీ నిమయం గుర్తుకొచ్చి భయపడింది. అయినా అప్పుడే చీకటి పడింది కాబట్టి, తనకేం భయం లెమ్మని ముందుకు సాగింది అలా ముందుకు రెండడుగులు వేసిందోలేదో నిజంగానే ఒకమనిషి అమె కెదురుగా కర్ర పుచ్చుకుని నిలబడి ఉన్నాడు

ఆ మనిషిని చూడగానే శాంతకు భయంపుట్టి వణకడం ఆరంభించింది

"నీ చేతిగాజులు తీసివ్వు! ఊ . తొరగా! లేదా! ఇదిగో కత్తి" అన్నాడు.

శాంత కేం చెయ్యడానికీ తోచలేదు ఒక క్షణం ఆలోచించింది. తరు స్కూలు పత్రికలో రాసిన కథ గుర్తుకు వొచ్చింది. వెంటనే గాజులు తీసి అతనిచేతిలో పెట్టింది శాంతలో ఏదో అనోచనమైన ఆవేశం ప్రవేశించింది.

అతనితో అంది "అన్నా! ఇవిగో! గాజులు తీసుకో! ఇంకా కావాలంటే మా ఇంట్లో పోలెడన్ని నగలున్నాయి అవి కూడా తెచ్చి పెడతా మా మారుటమ్మకు చేంతే ఇస్తాంలేదు ఎప్పుడూ తిడుతుంది, కొడుతుంది ఆ ఇంట్లోంచి ఎప్పుడు పారిపోదామా అని చూస్తున్నాను కాని ఇన్నాళ్లికి సమయం దొరికింది నేను కావాల్సినన్ని నగలు తెస్తాను అన్నా! మనిద్దరం కలిసి ఎక్కడికేనా పారిపోదామా?" అంది శాంత

"అహా! తప్పకుండా నేవచ్చాం మరయితే ఆ నగలూచ్చే మార్గమేది?" అన్నాడు.

"మా మారుటమ్మ నగలన్నీ ఒక మూటకట్టి భోషాణంలో పాతిపుడ్డల మూటలో దాస్తుంది. పెట్టెలో పెడితే దొంగ లెత్తుకుపోతారని ఆవిడభయం. ఈ విషయం నాకు తెప్పితే మళ్ళవ్వకీ తెలియదు నేను వెళ్ళినట్టే వెళ్ళి ఇస్తే ఆ మూట తీసుకొస్తాను ఏం అన్నా?" అంది

దొంగ, గాజుల్ని శాంతకిచ్చేసి, "నీ గాజులు నీవు తీసుకో, నీకోసం నే నిక్కడే కాచుకూచుంటాను" అన్నాడు దొంగ.

"అహా! నేను ఇప్పుడే వచ్చేస్తాను. నే వచ్చేదాకా నువ్వెక్కడీ వెళ్లకు" అని చెప్పింది శాంత

శాంత పరుగుపరుగునఇంటి వైపుకి వెళ్లింది. నాన్న అప్పుడే పొలంనుంచి ఇంటికొచ్చాడు ఒడగింపంతా పూసగుచ్చినట్టు చెప్పింది నాన్నకు నాన్న పదిమందినీ పోగుచేసుకుని తాటితోపు వేపు వెళ్ళాడు.

మరికొంత సేపటికల్లా దొంగను పట్టుకొచ్చారు అతన్ని స్తంభానికి కట్టేసి కర్రలుచ్చుకున్నారు. కాని నాన్న అడ్డువచ్చి "వీణ్ణి కొట్టొద్దు! పోలీసులకు వొప్పజెబుదాం. వాళ్ళే చూసుకుంటారు వ్యవహారమంతా" అన్నాడు.

పోలీసు స్టేషనుకు కబురుపంపాడు నాన్న

ఈలోగా ఊరిజనమంతా దొంగను చూడ్డానికి వచ్చారు. అందరూ తలో మాట అని ఉమ్మేసి పోతున్నారు. కొందరు తన్నబోయారు కాని శాంత అడ్డపడి "మా 'అన్న'ను కొట్టకండి!" అంది. అందరూ విరగబడి నవ్వారు. శాంత దొంగవేపు చూసింది. దొంగ తల వొంచుకున్నాడు. దించిన తల మళ్ళీ యెత్తలేదు

పోలీసు లొచ్చారు శాంత చెప్పిందంతా రికార్డు చేసుకున్నారు. దొంగను పట్టుకెళుతూ అన్నారు "నీకు గడ్డాలొంగ! పిడికెడు దొంగ తనాల్లో వాణ్ణాని తప్పించుకు తిరుగుతున్నాడు. వీణ్ణి పట్టుకున్నవారికి బహుమానంకూడా ఇస్తామని ప్రకటించాం. మీ అమ్మాయి వీణ్ణి పట్టుకోగలిగినందుకు మాకు చాలా సంతోషంగా ఉంది. త్వరలోనే మీకు బహుమతి కూడా వస్తుంది."

శాంత సాహసానికి ఊరివారంతా సంతోషించారు.

నాన్న శాంత నెంతో మెచ్చుకున్నాడు.

"అయితే నీకు నేను మారుటిల్లనే?" అంది అమ్మ నవ్వుతూ.

"అట్లాఅయితే నేను మా 'అన్న'తో వెళ్ళిపోతాను" అంది శాంత విరగబడి నవ్వుతూ.

— కె. అ. సుందర్.

టోగ్లియాటీ వ్యాఖ్య

(5 వ పేజీ తరువాయి)

జాత్మకమైన విప్లవశక్తులకూ, విప్లవ న్యాయసూత్రాలను విధ్వంసంచేయటానికిమధ్య గందరగోళం, వాస్తవజీవితం నుంచి, చారవమంచి, విమర్శనంచి, ప్రబల సృజనాత్మక కార్యకలాపాల నుంచి ఆర్థిక, రాజకీయ నాయకత్వం విడిపోయి సమస్య.

ఈ ప్రమాదాన్ని శాశ్వతంగా తప్పించుకోవటం ఎలాగా అని తెలుసుకునేందుకు అధికారంలోనున్న కమ్యూనిస్టుపార్టీలు పోటీపడుతున్నాయి. దీనినిమనంమాన్పిస్తాము. ఇకమనకుసంబంధించినంతవరకు ఈ నిరంకుశ దోరణి వల్లాఎదుగుబొదుగులు లేని నిలకడవల్లా కలిగే ప్రమాదాలనుంచి రక్షించుకొనేందుకు, కార్మిక ప్రజానీకానికి స్వేచ్ఛాసమస్యలనూ, సాంఘిక న్యాయానికి సంబంధించిన సమస్యలనూ ఒకేసారి పరిష్కరించుకోవటం ఎలాగో తెలుసుకొనేందుకు, తద్వారా ప్రజాసామాన్యంలో మరింత ఎక్కువ ప్రతిష్టనూ, అనుచరులనూ సంపాదించేందుకు మన స్వంతపద్ధతినీ, జీవితాన్నీ రూపొందించుకోవటం మన కర్తవ్యం.

సినిమా

చైనా ఫిలిం పరిశ్రమకు పోలిష్ సాంకేతిక నిపుణుల సహాయం

చైనాలో అన్ని హంగులు కల స్టుడియోలను నిర్మించటానికి, సాధన సామగ్రి నిర్మాణానికి కావలసిన యంత్ర పరికరాలను ఏర్పాటు చేయటానికి పోలిష్ నిపుణులు వస్తున్నారు. క్రితం సంవత్సరం చైనా 10 పూర్తిచిత్రాలు నిర్మించింది. నిర్మించిన మీకతా చిత్రాలన్నీ డాక్యుమెంటరీలే, అందువలన ప్రాథమిక దశలోవున్న ఈ పరిశ్రమను పెంపొందించడానికి పోలిష్ నిపుణుల సహాయం తీసుకొంటున్నారు. పెకింగులో తూర్పు జర్మనీ నిపుణులు లేబరేటరీ నిర్మించుతున్నారు.